

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నిమిషాల్లో వ్యక్తిని కాపాడిన పోలీసులు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 22, ప్రభాతవార్త** తల్లిదండ్రులు మందలించారని ఆత్మహత్య చేసుకునే ఉద్దేశంతో ఇంటి నుండి వెళ్లిపోయిన యువకుడిని నిమిషాల వ్యవధిలో కాపాడిన నెల్లూరు జిల్లా పోలీసులు. వివరాల్లోకి వెళ్తే.. వేదాయపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న యువకుడు తమ తల్లిదండ్రులు మందలించారని నెపంతో తాను రైలు కింద పడి ఆతన్మత్య చేసుకోబుతున్నట్లుగా రాసిపెట్టి ఇంటి నుంచి గత రాత్రి వెళ్లిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే 112 సంప్రదించారు. జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించే పోలీసులకు కంట్రోల్ రూమ్ ద్వారా సందేశాన్ని ఇవ్వడంతో గత రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ సుభాన్ భాష సౌత్ ట్రాఫిక్ వేమారెడ్డికి విషయాన్ని తెలియజేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా సెల్‌ఫోన్ సిగ్నల్ ట్రేస్ చేసి ఆ యువకుడిని నగర శివారు ప్రాంతాలలో ఉన్నట్లుగా గుర్తించారు. వెంటనే సౌత్ టౌన్ ట్రాఫిక్ సీఐ వేమారెడ్డి తన సిబ్బందితో కలిసి యువకుడు ఉన్న స్థలానికి వెళ్లి క్షేమంగా తీసుకువచ్చి అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి మరి తల్లిదండ్రులకు అప్పగించారు. తమ కుమారుడిని క్షేమంగా నిమిషాల వ్యవధిలో గుర్తించి తమకు అప్పగించిన జిల్లా పోలీసులకు తమ కుటుంబం కృతజ్ఞతలుగా ఉంటామని తెలియజేశారు.

## అసైన్డ్ భూములు సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలు పంపిణీ



**ముత్తుకూరు, నవంబర్22, ప్రభాతవార్త** రైతులు నష్టపోకూడదని లక్ష్యంతో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూముల సమస్యను పరిష్కరించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. బుధవారం సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు ఫిషరీస్ కళాశాల ఆడిటోరియంలో మండలానికి సంబంధించిన అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న 377మందికి రైతు కుటుంబాలకు 288ఎకరాలను సంపూర్ణ భూహక్కు కల్పిస్తూ సంబంధిత పట్టాలను రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా, రైతులకు మంచిచేయడమే లక్ష్యంగా, దున్నే వాడిదే భూమి అనే నానుడిని నిజం చేస్తూ అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్రవ్యాప్తంగా భూహక్కులు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పట్టాలు పొందిన రైతులందరూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వమోహన్‌రెడ్డి, మామిడాల శ్రీనివాసులు, మునుకూరు రవికుమార్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, ఉప తహాశీల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపిడిఓ లక్ష్మణ్‌కుమార్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని సన్నిధిలో బాలా బ్రహ్మానంద సరస్వతీ స్వామి

**రాపూరు, నవంబరు22ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారిని బుధవారం బాల బ్రహ్మానంద సరస్వతీ స్వాము వారు దర్శించుకోన్నారు. స్వామ వారి దర్శనానికి వచ్చిన స్వామి వారికి ఆలయ సిబ్బంది, వేదపండితులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి, స్వామి వారికి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి, శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. తదుపరి బాల బ్రహ్మానంద స్వామి వారు ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 24వ తేది శుక్రవారం ఉదయం శ్రీవారి నందనవనంలో అష్టోత్తర కళాశాభిషేకం, శత కళశాభిషేకం, సాలగ్రామ ధాత్రి పూజలు, కార్తీక వన బోజనాలు నిర్వహించనున్నట్లు వేదపండితులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి స్వర్ణ గరుడ వాహన సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్తీక వన భోజనాలలో పాల్గొనిస్వామి వారి కృపా, కటాక్షాలకు పాత్రులు కావాలని వారు కోరారు,

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచాలి



**కోవూరు, నవంబరు 22 ప్రభాతవార్త :** ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించడమే కాకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఆ పథకాలు అందేలా అన్ని శాఖలు కృషి చేయాల్సిన అవసరం ఉందని యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ డైరెక్టర్ వీవీకే బంగార్రాజు అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో బుధవారం వివిధ శాఖల అధికారులకు వికసిన భారత్ సంకల్ప భారత్ యాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల్లో కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల గురించి అవగాహన పెంచాలన్నారు. డీఆర్డఈఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ నవంబర్ 26వ తేది నుంచి జనవరి 26వ తేది వరకు ఈ వికసిన భారత్ సంకల్ప భారత్ యాత్ర జరుగుతుందని, ప్రతి గ్రామ పంచాయతీలో ఒక వాహనం వస్తుందని ఆ వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాల ద్వారా అభివృద్ధి పథంలో ఉన్న వారిని గుర్తించి మేరీ కహానీ.. మేరీ జవానీ కార్యక్రమం ద్వారా వారి విజయగాధలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న పోషణ్ అభియాన్, భేటీపడావో.. భేటీ బచావో పథకాలపై కూడా అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. అన్ని శాఖలు సమన్వయం చేసుకుని ఈ యాత్ర కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. ఎన్ఆర్ఎల్ఎం ద్వారా బ్యాంక్ లింకేజీ ఈ కార్యక్రమంలో అందించేలా వెలుగు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, ఏపీఎం స్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న, డాక్టర్ ఇర్ఫాన్, పంచాయతీ కార్యదర్శి కబుష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## కులగణన ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయండి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్22, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ప్రక్రియను నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు. కులగణన, ఓటరు ముసయిదా జాబితా, ఆడుదాం ఆంధ్రా ఇతర అంశాలపై సమీక్షా సమావేశాన్ని స్థానిక కస్తూర్భా కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 27న కులగణన కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పనకు అవసరమైన తుది ఓటరు ముసయిదాలో మార్పు చేర్పులకు అసవరమైన అన్ని ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులందరికీ ఓటర్లుగా అవకాశంకిల్పంచాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ ప్రసాద్, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కామాక్షితాయి సేవలో న్యూఢిల్లీ అధికారి



**బుచ్చి నవంబర్ 22 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని ఐఒఎఫ్ఎస్ న్యూఢిల్లీ బంగారురాజు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన్ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి విరుపార్షుల గిరికృష్ణా అతిధులను ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం వారి గోత్రనామాలతో పూజలు చేసి వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## జిల్లాలో భారీ వర్షాల ప్రభావంపై అధికారులతో సమీక్ష

**రాబోయే రోజుల్లో భారీవర్షపాతం నమోదయ్యే అవకాశం**

**ఎటువంటి ఆస్తి,ప్రాణనష్టం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**

**మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**



**నెల్లూరు అర్బన్, నవంబర్22, ప్రభాతవార్త** బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వర్షాల నేపథ్యంలో ముఖ్యశాఖల అధికారులతో మంత్రి కాకాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో గత అనుభవాల దృష్ట్యా ఈ సీజన్లో అసాధారణ వర్షపాతం నమోదవుతుందని, అందువల్ల ప్రస్తుత సాధారణ వర్షాలను తేలిగ్గా తీసుకోకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 24,25వ తేదీల్లో భారీ వర్షాల పడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత అధికారులు ఎటువంటి ఆసత్వానికి తావు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలహీనంగా ఉన్న కల్వర్ట్‌ల వద్ద తగిన బందోబస్త్ ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, పోలీస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన వసతులతోకూడిన పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలన్నారు. కొన్ని సందర్భాల్లో ఆకస్మికంగా భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున, అటువంటి పరిస్థితుల్లో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలకు అండగా ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్, కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక, ఏఎస్‌పి హిమవతి, డిఆర్ఓ లవన్న, వ్యవసాయశాఖ జెడి సత్యవతి, అడిషనల్ డియంహెచ్ఓ ఖాధర్‌వలీ, నెల్లూరు, కావలి ఆర్డీవోలు మలోల, శీనానాయక్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం



**ఉదయగిరి, నవంబర్22, ప్రభాతవార్త** ఉదయగిరిలో జరిగినటువంటి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి జిల్లాస్థాయి ఉన్నతాధికారులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా రెవెన్యూకు సంబంధించిన అనేక సమస్యలను జిల్లా స్థాయి అధికారుల ముందు ప్రజలు అర్జీల రూపంలో విన్నవించుకున్నారు. వీటిలో ఎక్కువగా శాశ్వత బ. ౕ ూ ఎ ౕ ా క ౕ ు ూ , జ గ ౕ న ౕ న ౕ న కాలనీలు, సాగుభూమి, ఇళ్లపట్టాల గురించి ఎక్కువగా అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి త్వరితగిన పరిష్కరించే విధంగా సూచనలు చేశామని తెలిపారు. ఉదయగిరి లోని అంబేద్కర్ భవనం గురించి కొత్త భవనం కావాలని ఎమ్ ఆర్‌పిఎస్ నాయకులు అర్జీలు ఇవ్వడం జరిగింది. అలాగే దుత్తలూరు నఉండి సీతారామపురం వరకు ఉదయగిరి మీదుగా వెళ్తున 167డిజి హైవే పనుల విస్తరణలో భాగంగా స్మశానాన్ని కాల్పోతున్న బర్దిట్ మెమోరియల్ సంఘస్తులు జాషువా, ఆనందరావు తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. చాలావరకు వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులచేత అక్కడే పరిష్కరించే విధంగా కృషి చేశామని ఉన్నతస్థాయి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, ఆర్డీవో మధులత, జిల్లా సర్వే అధికారి హనుమాన్‌ప్రసాద్, పిడి హౌసింగ్, పిడి డ్వామా, వెంకటరావు, నాగరాజు, నుడా వీసీ బాపిరెడ్డి, డిటిసి చందర్, వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి, శ్రీనివాసులు, ఉద్యానశాఖ అధికారి ఎమ్‌వి సుబ్బారెడ్డి, డిఎమ్‌హెచ్‌వో పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్‌నాధ్, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, డిఈవో గంగాభవాని, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, పశుసంవర్ధకశాఖ అధికారి మహేశ్వరుడు, మత్స్యశాఖ అధికారి నాగేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, సంక్షేమశాఖ అధికారులు ఆర్అండ్‌బి ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్‌శాఖ ఎస్ఈలు, జిల్లా కోఆప్షన్‌సభ్యులు గాజుల తాజుద్దీన్, ఎంపీడీవో డి. ఈశ్వరమ్మ, ఎమ్ ఆర్వో సానా శ్రీనివాసులురెడ్డి, సిఐ వి. గిరిబాబు, ఎస్సై ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపురం టిడ్కో గృహాల పనులను వేగవంతం చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్22, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని 12వ డివిజన్ అల్లీపురం టిడ్కో గృహసముదాయాల తుదిదశ నిర్మాణ పనులను వేగవంతం చేసిప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకుని రావాలని టిడ్కో హౌసింగ్ విభాగం అధికారులను మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆదేశించారు. పనుల పురోగతిపై సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ మేయర్ ఛాంబర్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాల పనుల గురించి మేయర్ హౌసింగ్‌అధికారులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 11,424 ఇళ్ల అల్లీపురం గృహసముదాయంలో నిర్మాణం జరంవరుకోవన్నాయని, ప్రధానంగా గృహసముదాయానికి తాగునీటిని సరఫరా చేసే పైప్‌లైన్ మరమ్మత్తు పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తారని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. 1కోటి 75లక్షల వ్యయంతో 550మీటర్ల నూతన పైప్‌లైన్ నిర్మాణాన్ని చేపట్టి త్వరితగతిని పనులు పూర్తి చేసి టిడ్కో గృహాలను వీలైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యస్‌టిపి డ్రైన్లు 80శాతం పూర్తి అయ్యిందని, పూర్తి కావాల్సిన పనులను వెంటనే పూర్తి చేస్తామని మేయర్ తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో టిడ్కో హౌసింగ్ ఈఈ, డిఈ, మున్సిపల్ యస్, ఈ, ఈఈ, డిఈ, ఏఈ, యల్‌అండ్‌టి మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి





**కోవూరు, నవంబరు 22 ప్రభాతవార్త :** గ్రామాల్లో బాల్య వివాహాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా సమిష్టి కృషి అవసరమని బాలల సంరక్షణ అధికారి సురేష్ అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం బాల్య వివాహాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలు నిండిన తరరువాతే వివాహం చేయాలన్నారు. బల్య వివాహాలు చేయడం వలన అనేక ఇబ్బందులు వస్తాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు బాల్య వివాహాలు చేసుకుంటే ఏ విధమైన నష్టాలు వస్తాయో వారికి పూర్తిగా అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహం చేయడం వలన గర్భవతి అయిన తరువాత పుట్టే బిడ్డకు అవలక్షణాలు, కాన్పు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. చట్టప్రకారం బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు. ఈ విషయమై పూర్తిస్థాయిలో ఐసీడీఎస్ కార్యకర్తలు అవగాహన చేసుకుని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో పూర్తిస్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే కోవూరు మండల పరిధిలో 11 బాల్య వివాహాలు జరగడం, ఆ విషయం కూడా జిల్లా అధికారుల దృష్టికి వెళ్లిందన్నారు. ఇటువంటి పరిస్థితి మరలా జరగకుండా ఐసీడీఎస్ వైద్య ఆరోగ్య సిబ్బంది వలంటీర్లు వారి వారి పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. చైతన్యజ్యోతి డైరెక్టర్ శ్రీనివాసరావు, సీడీపీవో జ్యోతి, ఏసీడీపీవో అరుణ పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## మా ఆరాధ్య సీఎం నాయకత్వంలో ప్రజల్లోకి సంక్షేమ పథకాలు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్22, ప్రభాతవార్త** మా ఆరాధ్య నాయకుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో గతంలోకంటే అనేకరకాల అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత మా ముఖ్యమంత్రికే దక్కుతుందని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన చాంబర్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ కు ఏర్పడిన కౌన్సిల్ అక్టోబర్ 22నాటికి మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లుగా ప్రమాణస్వీకారం చేసి రెండె సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ సఫాయి మిత్ర సుర్శీ ఛాలెంజ్‌లో భారతదేశం మొత్తంమీద మొదటిస్థానం కైవసం చేసుకుందని అధికారులను కొనియాడారు. రాష్ట్ర చరిత్రలో నగర కార్పొరేషన్లో 54డివిజన్లో మొత్తం వైసీపీ గెలిపొందడం జరిగిందన్నారు. కార్పొరేషన్ కౌన్సిల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో పెటద్ద మహానగరాలను సైతం పక్కనపెట్టి నెల్లూరునగరపాలక సంస్థ మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం గర్వంగా ఉందన్నారు. అప్పటి మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్ కేంద్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి హర్షదీప్‌సింగ్ పూరి చేతులమీదుగా 10కోట్ల రూపాయల నగదును బహుమతిగా తీసుకోవడం జరిగిందని వివరించారు. 54డివిజన్లో వృద్ధాప్య పెన్షన్లు, ఒంటరి మహిళా పెన్షన్, వితంతుపెన్షన్, డయాలసీస్ పెన్షన్ అన్నిరకాల పెన్షన్లు కలిపి 27వేలు ఉండేవన్నారు. మా నాయకులు సీఎం జగన్మోహన్‌రెడ్డి హయాంలో 48వేల మందికి కార్పొరేషన్ ద్వారా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనకంటే ఈ ప్రభుత్వ పాలన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. లబ్ధిదారులపై భారం పడకుండా టిడ్కో గృహాలు అందజేస్తున్నామన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మేము భాగస్వాములం కావడం మాకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు ఇంతియాజ్, గోగుల నాగరాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంతంలో ప్రమాదభరితంగా రహదారులు



**బిట్రగుంట, నవంబరు 22 ప్రభాతవార్త** బోగోలు మం దలం తీర ప్రాంతాలైన తాటిచెట్లపాళెం, జువ్వలదిన్నె ప్రాంతాలలో ప్రమాదభరితంగా రహదారులు తయా రయ్యాయి. కొద్దిపాటి వర్షానికే రహదారులపై నీరు నిల్వ వుండటంతో వాహనాల రాకపోకల సందర్భంగా ఆదమరిస్తే ఇబ్బందికరంగా తయారయ్యాయి. గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మతులు నోచుకోకపోవ డంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక నైనా తక్షణం రహదారులకు మరమ్మతులు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాతబిట్రగుంటలో అయ్యప్ప స్వాములకు అన్నదానం



**బిట్రగుంట, నవంబరు 22 ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంటలోని శ్రీ షిర్డీ శేషసాయి మందిరంలో బుధవారం అధిక సంఖ్యలో అయ్యప్పస్వాములకు మందిర వ్యవస్థాపక అధ్యక్షులు కె.బ్రహ్మానందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 41 రోజుల పాటు దీక్షను పాటించిన అయ్యప్ప స్వాములు శబరిమలై వెళ్తున్న సందర్భంగా సాయినాధునికి ప్రత్యేక పూజలు అనంతరం ఈ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

## 24 నుంచి గ్రామాలలో ఎన్ఆర్ఇజిఎస్ సోషల్ ఆడిట్

**బిట్రగుంట, నవంబరు 22 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో ఈ నెల 24వ తేది నుండి డిసెంబరు 4వ తేది వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకం కింద చేపట్టిన పనులపై గ్రామసభలలో సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. గ్రామాలలో సోషల్ ఆడిట్ అనంతరం డిసెంబరు 5న ఎంపిడివో కార్యాలయంలో గ్రామాల వారీగా నిర్వహించిన సోషల్ ఆడిట్‌పై ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఆర్‌బికె కేంద్రాలలో రైతులతో సమావేశం



**బిట్రగుంట, నవంబరు 22 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె ఆర్‌బికె కేంద్రంలో బుధవారం కావలి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సి.హెచ్.నాగరాజు రైతులతో సమావేశమయ్యారు. ప్రస్తుత సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు దృష్ట్యా వేయాల్సిన వరి రకాల గురించి, వాటి యాజమాన్య పద్దతులు, సాగునీరు పొదుపు, ఆరుతడి పంటల ఆవశ్యకత వంటి వాటి గురించి ఆయన వివరించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖాధికారిణి ఎస్.విజయలక్ష్మితో పాటు వ్యవసాయ శాఖ సహాయకులు, ఆర్‌బికె పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## కొండూరు చిట్టిబాబుని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, నవంబరు 22 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ శ్రీరామపురం గ్రామానికి చెందిన కొండూరు చిట్టిబాబు కుమారుడు హేమనాథ్ అనారోగ్యంతో నెల్లూరులోని నారాయణ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం వైద్యశాలకు వెళ్లి హేమనాథ్ అనారోగ్యానికి గల కారణాలను తండ్రి చిట్టిబాబు నుండి తెలుసుకుని పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## పేద విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేసిన బెస్ట్ వాకర్స్



**కావలి రూరల్, నవంబరు 22 ప్రభాతవార్త** కావలి జనతాపేటలోని బిసి హాస్టల్‌లో వున్న పేద విద్యార్థులకు బెస్ట్ వాకర్స్ ఆధ్వర్యంలో బుధవారం పది వేల రూపాయలు విలువ చేసే గొడుగులు,బిస్కెట్లు పంపిణీ చేశారు. స్వర్గీయ టంగుటూరి రామాంజనేయులు జ్ఞాపకార్థం గోనుగుంట వెంకట రామయ్య దాతృత్వంతో వీటిని వితరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు గోనుగుంట వెంకట రామయ్యకు, బెస్ట్ వాకర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బెస్ట్ వాకర్స్ అధ్యక్షులు శేషయ్య, ఉపాధ్యక్షులు రమేష్, హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసులు, హరి, మధు,వెంకయ్య, భాస్కర్‌నాయుడు, కృష్ణ, గోపాల్‌లు పాల్గొని స్వర్గీయ టంగుటూరి రామాంజనేయులు, గోనుగుంట వెంకట రామయ్య కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## రెండు ప్రాంతాలలో వున్న ఓట్లను వెంటనే తొలగించాలి



**కావలి, నవంబరు 22 ప్రభాతవార్త** రెండు ప్రాంతాలలో ఓటర్ల జాబితాలలో ఓట్లు వున్న నేతల పేర్లను వెంటనే తొలగించాలని అధికారులు నిష్పక్షపాతంగా విధి నిర్వహణ చేయాలని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, సామాజిక కార్యకర్త చాకలకొండ శారద డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కావలి నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు చేస్తున్న విషయం తెలిసిందేనని తెలిపారు. ఎన్నికల నియమ నియమావళిని తుంగలో తొక్కుతూ కొంతమంది నేతలు రెండు చోట్ల ఓట్లు వుంచుకోవడం చట్టవిరుద్ధమన్నారు. బూత్‌లెవల్ అధికారులు, సచివాలయ సిబ్బంది ఎందుకు తొలగించలేదని ఆమె ప్రశ్నించారు. ఈ నేతలు రెండు చోట్ల ఓట్లు వేసేందుకు సిద్ధపడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యపాలు చేయడమేనన్నారు. సమాజంలో గుర్తింపు వున్న వ్యక్తులే రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తే ఇక సామాన్య ఓటర్ల పరిస్థితి చెప్పనక్కరలేదన్నారు. కావలి ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌లు వెంటనే స్పందించి రెండు చోట్ల ఓట్లు వున్న ఏ రాజకీయ పార్టీ ప్రముఖులైనా వారి పేర్లను తొలగించి రాజ్యాంగ విలువలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.

## నలుగుతున్న ఖాకీలు..!

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 22, ప్రభాతవార్త** ఎలక్షన్ ఫీవర్ మొదలైతే నాయకులకు, కార్యకర్తల్లో ఆనందం వెల్లువిరుస్తుంది. కానీ జిల్లాలో పోలీసుల పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా మారింది. ఎలక్షన్‌లు మొదలవుతాయి అనగానే ముందుగా హడలిపోయేది ప్రభుత్వ ఉద్యోగ బదిలీలు. పండగలు, సెలవు దినాలు అనేది ఏమి లేకుండా కేవలం ప్రజల కోసమే పనిచేసే ఏకైక ఉద్యోగి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం పోలీసు ఉద్యోగం మాత్రమే. అలాంటి పోలీసులు తమ భవిష్యత్తు ఏమిటో అని తెలియని అయోమయ పరిస్థితులలో ఉన్నారు. ఏ నాయకుడికి కోపం వచ్చినా ముందుగా బలి అయ్యేది మాత్రం పోలీసు ఉద్యోగి. గతంలో లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్లకు పోస్టింగ్ కోసం నాయకులు చుట్టూ అధికారి చుట్టూ పైరవీలు చేశారు. కానీ నేడు పరిస్థితి ఓడలు బండ్లు బండ్లు ఓడలు అనే సామెతగా లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్‌కు బదిలీలపై వెళ్లాలంటేనే గుండెల్లో రైళ్ల పరిగెత్తి దీర్ఘకాలిక సెలవులు పెడుతున్నారు. కారణం ఏ స్టేషన్‌కి వెళ్లినా కూడా అక్కడ నాయకుడికి ఒత్తిళ్లకు అనుకూలంగా ఉండాలనే అభిప్రాయం. అందువల్ల నేడు పోలీసులు లా అండ్ ఆర్డర్ కాకుండా మిగతా విభాగాలు అయితే విజిలెన్స్, రైల్వే, ట్రాన్స్‌పోర్ట్, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వైపు మొగ్గుచూపుతూ అక్కడ పోస్టింగ్‌ల కోసం నాయకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అనుకూలంగా ఉంటేనే తనకు ముక్తి, భుక్తి అన్నట్లుగా పోలీసు ఉద్యోగుల పరిస్థితి మారింది.

## 26న ఎన్ఎంఎంఎస్ మార్క్‌టెస్ట్

**వింజమూరు,నవంబర్22,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ కు సంబంధించి ఈనెల 26న మార్క్‌టెస్ట్ జరుగుతుందని ఎపి స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, శివశంకర్‌లు తెలిపారు. .వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో ఉదయం 9-30నుండి 12-30 గంటల వరకు పరిక్ష జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని మండలంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, ఉపాధ్యాయులు అబ్దుల్‌కలాం, సి.హెచ్.మహేంద్ర కోరారు.

## ఘనంగా ఇందిరమ్మ జన్మదిన వేడుకలు



కలువాయి నవంబర్ 22 ప్రభాతవార్త మాజీ సర్పంచ్ చల్లా ఇందిరా జన్మదిన వేడుకలను రఘురామిరెడ్డి యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోపుగుంట యుపి పాఠశాల నందు విద్యార్థులతో కేకు కట్ చేయించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ప్లేట్లు,పలువిద్యాసామాగ్రిని ఎంఇఒ 2 శేషగిరి రావు చేతులు మీదుగా వారికి అందజేశారు. ప్రతి ఏడాది ఇందిరమ్మ జన్మదిన వేడుకలను ఉద్దేశించి మండలంలోనే పలు పాఠశాలలతోపాటు హాస్పటల్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ, తదితర స్వచ్ఛంధ కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు సామాగ్రిని అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యడ్ల సురేష్, ఉపాధ్యాయులు, నిర్వాహకులు,ఇండియాల హరికృష్ణా, దేవా,మధు, చిన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**చేజర్ల,నవంబర్22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చేజర్లలో ని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా వ్యాసరచన , వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని , విద్యార్థులకు బుధవారం బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా పలరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన , వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ లైబ్రేరియన్ పి.కల్పన బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు ఎంతో మంది మేథావులను ఈ దేశానికి అందించాయన్నారు. గ్రంథాలయాలు వారోత్సవాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గ్రంథాలయంలో విద్యార్థుల భావవ్యక్తీకరణ, నైపుణ్యాలను పెంపొందిస్తాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనుబోలు చెరువుకు నీరు విడుదల చేస్తాం



**వరికుంటపాడు,నవంబర్ 22,ప్రభాతవార్త :** మనుబోలు చెరువుకు వచ్చే సోమవారం నుండి తెలుగుగంగ జలాశయం నుండి సాగునీరు విడుదల చేస్తామనీ మండల వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి తెలిపారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఉదయం వైకాపా నాయకులు సమక్షంలో మీడియా సమావేశం నిర్వహించారు.వీరంపల్లి వద్ద మిటాత్మకూరు ఆనకట్ట వద్దనుండి మనుబోలు చెరువుకు వెళ్ళే సప్లై చానల్ కాలువ 12 కిలోమీటర్ల మేర మరమ్మత్తుల పూర్తి చేశామనీ తెలిపారు.ఇప్పటికే వెంకన్న పాళం, బద్దేవోలు,పిడూరుపాళెం,కట్టువపల్లి ,కొలనకుదురు చెరువులకు నీరు విడుదల చేసినట్లు చెప్పారు.ఇరిగేషన్ డిఈఈ ,ఎఈ పర్యవేక్షణలో మిషన్లుపెట్టి మరమ్మత్తులు శరవేగంగా చేశామనీ హరగోపాల్‌రెడ్డి వివరించారు.ఆయుకట్టు రైతులు జాగ్రత్తగా సాగునీరుతో పంటలు పండించుకోని ,ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలనీ కోరారు.కండలేరు ఆయుకట్టుకు నీరు అందించేందుకు కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయమంత్రివర్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డి కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కండలేరు ఆయుకట్టుకు 14 వేల ఎకరాలు పంటలు పండించేందుకు తెలుగుగంగ జలాశయం నీరు విడుదలకు కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయమంత్రివర్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.బండేపల్లి ఆయుకట్టు చెరువులకు నీరు ఇవ్వలేమని దాసరి భాస్కర్‌గౌడ్ తెలిపారు.సోమశిల జలాశయంలో తగినన్ని నీరు లేనందున ఈ పరిస్థితి నెలకొంది అనీ తెలిపారు.పిడూరు మాజీ సర్పంచ్ ఎం.సాయిమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కండలేరు ఆయుకట్టు క్రింద 11 చెరువులకు తెలుగుగంగ జలాశయం నీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు.రెండు టిఎంసిల నీరు కండలేరు నీరు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో వైకాపా నాయకుడు ముంగర రవీందర్‌రెడ్డి,అధికార ప్రతినిధి దాసరి మహేంద్ర వర్మ,కోసూరు కోటేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆములూరులో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే



**తోటపల్లిగూడూరు, నవంబర్ 22, ప్రభాతవార్త** మండలంలోని ఆములూరు సచివాలయం పరిధిలో బుధవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలనే కాన్సెప్ట్‌తో జరిగిన సమావేశం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ జగనన్న సచివాలయ కమిటీ ఇన్‌ఛార్జీ తవమంచి సురేంద్రబాబు, మండల వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ సరళమ్మ, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## పాతపాటి శంకర్‌ను పరామర్శించిన ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ,నవంబర్22,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 23వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌కు చెందిన క్లస్టర్2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి తండ్రి పాతపాటి శంకర్‌రెడ్డిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు.ఇటీవల పాతపాటి శంకర్‌రెడ్డి ప్రమాదానికి గురై కాలు ఫ్యాక్చర్ అయిందని విషయం తెలుసుకున్న ఎంపీ ఆదాల పాతపాటి శంకర్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో మాట్లాడారు.అదేవిధంగా శంకర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆదాల ప్రభాకర్‌రెడ్డి వెంట కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి,జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్‌రెడ్డి, పఆర్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య,సిహెచ్ హరిబాబుయాదవ్,వెలూరు శివసునీల్‌రెడ్డి ,జీవీప్రసాద్,పవన్‌కుమార్‌రెడ్డి,పాలకీర్తి రవికుమార్,వేలూరు శ్రీధర్‌రెడ్డి,సీహెచ్ సూరిబాబు,కొండేటి నరసింహారావు,వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి,మురళీరెడ్డి,

## ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగనన్నది

నెల్లూరుసిటీ,నవంబర్22,ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 2వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో పలు అభివృద్ధి నిర్మాణ పనులను బుధవారం నెల్లూరుపార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇంచార్జ్ ఆదాలప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.డివిజన్‌లోని గుడిపల్లిపాడు గ్రామంలోని సాయిబాబాగుడి సమీపంలో అభివృద్ధి పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి,నగర మేయర్ స్రవంతిజయవర్ధన్,విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,1,2వ డివిజన్ల కార్పొరేటర్స్ పడిగనేటి రామ్మోహన్‌యాదవ్,జానా నాగరాజ్‌గౌడ్,సనీయర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి,పవన కుమార్‌రెడ్డి,తదితరులు కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా స్థానికంగాఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ గుడిపల్లిపాడు గ్రామంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు.తానుచిన్నప్పటి నుండి ఇక్కడే ఒక స్కూల్లో చదువుకున్నానని,చాలామంది ఇప్పటికి ఇక్కడే ఉన్నారిన ఆ విషయాలను తలుచుకుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.ఇప్పటివరకు రెండు డివజన్లో కోటి 60లక్షల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు ,సచివాయల సిబ్బంది,వాలంటీర్లు,ప్రజలు పాల్గొన్నారు.



## బిజెపి కన్వీనర్ సివిసిని సత్కరించిన బిజెపి నేతలు



కావలి, నవంబరు 22 ప్రభాతవార్త బిజెపి కావలి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా మళ్లీ నియమి తులైన చక్కా వెంకట సత్యనారాయణ(సివిసి)ని బుధవారం బిజెపి నేతలు ఘనంగా సత్కరించి అభినందించారు. బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కావలి రూరల్ మండల బిజెపి అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, గుండ్లపల్లి మురళీయాదవ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయనను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీ విజయానికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. సివిసికి ఎల్లవేళలా అండగా వుంటామన్నారు.

## సోమిరెడ్డి విజయం కోసం టీడీపీ వీరాభిమాని అయ్యప్ప దీక్ష



**తోటపల్లిగూడూరు, నవంబర్22, ప్రభాతవార్త** తోటప ల్లిగూడూరు మండలం పేడూరు గ్రామానికి టీడీపీ యువ నాయకులు నిమ్మల రమేష్ మొదటి నుంచి తెలుగుదేశం పార్టీపై అభిమానం పెంచుకొని ఆనాటి ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు నుంచి ఇప్పటి టీడీపీ జాతీయ నేత నారా చంద్ర బా బునాయుడు, యువనాయకుడు నారా లోకేష్ అభి మానిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రధానంగా మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై అపార విశ్వాసం కలిగి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం ఆయన విజ యానికి పాటుపడుతూ అత్యంత అభిమానం చూపించే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. 2024 ఎన్నికల్లో ఆయన తిరిగి సర్వేపల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని శ్రీ అయ్యప్ప స్వామి మండల దీక్ష చేపట్టారు. శబరిమలైలో టీడీపీ జెండా పట్టుకుని అయ్యప్పస్వామి దర్శనం చేసుకు న్నారు.ఇటువంటి అభిమానులు మాజీమంత్రికి ఉండటం సోమిరెడ్డి పాలనాదక్షతకు సంకేతంగా భావిం చవచ్చు.

## మృతులు, డబుల్ ఎంట్రీల ఓట్లను తొలగించాలి



**కోవూరు, నవంబరు 22 ప్రభాతవార్త** : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీకి సంబంధించి 85,8687, పోలింగ్ బూత్‌లలో మృతిచెందిన, డబుల్ ఎంట్రీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తొలగించేలా చొరవ తీసుకోవాలని పోతిరెడ్డిపాలెం ఎంపీటీసీ సభ్యులు నాగరాజు బుధవారం కోవూరు తహ సీల్దార్ ఎం. పద్మజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవల్ అధి కారులు ఆశించిన మేర సక్రమంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేదని, అధికారులు చొరవ తీసుకుని దీనిని పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్, తదితరులు ఉన్నారు.

## గ్రామ సచివాలయ ఉద్యోగులకు యూనిఫాం తప్పనిసరి



**కోవూరు, నవంబరు 22 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు 1వ సచివాలయాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ప్రభుత్వం ఇచ్చిన యూనిఫాం వేసుకుని విధులకు హాజరుకావాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపవద్దని, బాధ్యతగా విధులు నిర్వహిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అండ్ స్పోర్ట్స్ డైరెక్టర్ వీవీకే బంగార్రాజు ఉన్నారు.

## నీటి యాజమాన్య పద్ధతులు రైతులు తప్పక ఆచరించాలి



**కోవూరు, నవంబరు 22 ప్రభాతవార్త** : ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం సాగు చేసే రైతులు వరిలో సరైన నీటి యాజమాన్య పద్ధతులు ఆచరించి నీటిని వృథా కాకుండా అధిక దిగుబడి సాధించాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ మాధవి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు, పాటూ రు గ్రామాల్లో బుధవారం ఆత్మ సౌజన్యంతో రైతులకు ఆర్‌బీకే స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు 120 రోజులు కాలపరిమితి కలిగిన ఎన్ఎల్ఆర్34449, 3354, 40024, 3238, రకాలను కేఎన్ఎం 1638, 733, ఆర్ఎన్ఆర్ 15048 రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విత్తనం కొనిన వెంటనే మొలక శాతం నిర్ధారించుకుని విత్తనం విత్తే సమయంలో విత్తన శుద్ధి తప్పక చేసుకోవాలన్నారు. కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె. కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ద్రవరూప జీవ ఎరవులను తప్పనిసరిగా వాడుకోవాలన్నారు. ఈ ఎరువులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తిరుపతిలో అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా వన రుల కేంద్రం వ్యవసాయాధికారి గీతా కుమారి మాట్లాడుతూ పదునులో నాట్లు వేసుకున్న తరువాత వారం వరకు నీటిని 5 సెంటీమీటర్లఉ పెట్టుకోవాలన్నారు. అనంతరం దుబ్బు చేయడం పూర్తయ్యేవరకు పొలంలో పలుచగా చిరుపడ దశ నుంచి గింజ గట్టి పడే వరకు సుమారు 5 సెంటీమీటర్ల నీటిమట్టం ఉండాలన్నారు. వ్యవసాయాధికారి బి. శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ సామూహికంగా రైతులు ఎలుకల నివారణ పద్ధతులు పాటించాలన్నారు. కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని ఎరువులు, విత్తనాలు ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి పలు సూచనలు చేశారు.

## ప్రాథమిక దశ నుంచి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, నవంబరు 22 ప్రభాతవార్త** : ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి గ్రం థాలయాలను సద్విని యోగం చేసుకోవాలని టీఎన్‌సీ కళాశాల లైబ్రేరియన్ జి. విజయ లక్ష్మి తెలిపారు. స్థానిక టీఎన్‌సీ కళాశాలలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి మా ట్లాడుతూ వారం రోజుల పాటు గ్రంథాల యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని విద్యార్థులు వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నారన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్‌కే గౌస్‌బాషా, జి. మాధవ్ కృష్ణ, డాక్టర్ ఎం. శ్రీనివాసులు, విద్యార్థులు ఉన్నారు.

## రాపూరులో భూముల రీసర్వేపై ఆర్‌డిఓ సమీక్ష

**రాపూరు, నవంబరు22ప్రభాతవార్త** రాపూరు మండలంలో జరుగుతున్న భూముల రీ సర్వేపై బుదవారం నెల్లూరు ఆర్‌డిఓ ఎ.మలోలా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో భూ సర్వే జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో జరుగుతున్న భూమల రి సర్వేపై జిల్లా ఉన్నతాధికారులు అసంతృప్తిగావున్నట్లు చెప్పారు. దీంతో తరచూ తాను సర్వేపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో 13 గ్రామలలో సర్వేకు గాను 9 గ్రామాలలో సర్వే పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. మండలంలో రేషన్ పంపిణీ సరిగా లేదన్న ప్రశ్నకు ఆయన సమాదానమిస్తూ రేషన్ పంపిణీపై వచ్చే నెల నుండి రెవెన్యూ అధికారులు పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తెల్లరాయి అక్రమ రవాణాలో రెవెన్యూ పాత్ర ఎమి వుండదని మైనింగ్ లీజులు,లాయిల్టీలు అన్ని మైనింగ్ శాఖా చూస్తుందన్నారు. ఈయన వెంట ఇన్‌చార్జ్ తహశీల్దార్ శ్రీనివాసులు,భూ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సురేఖ, మండల సర్వేయర్ తదితరులున్నారు.

## దినేష్‌రెడ్డి తెలుసుకుని మాట్లాడాలి



**చంద్రమౌళినగర్ (కోవూరు), నవంబరు 22 ప్రభాతవార్త** : రాజకీయాల్లో సరిగ్గా ఓనమాలు తెలియని దినేష్‌రెడ్డి ఏదో నోరు ఉంది కదా అని ఇషా నుసారంగా మాట్లాడడం , టపాసులు పేల్చుకోవడం, పూలమాలలు వేసు కోవడం సరిపోదని పడుగుపాడు గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఎద్దేవా చేశారు. స్థానిక చంద్రమౌళినగర్ కాలనీలో బుధవారం ఆయన మా ట్లాడుతూ ఈ కాలనీని నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కాటంరెడ్డి సుందర్ రామిరెడ్డి వారి కుటుంబ సభ్యులు ఎంతో అభివృద్ధి చేశారని, గత ప్రభు త్వంలో నాయకులు కట్టిన ఇళ్ల ఉరుస్తుంటే వాటిని తీసేసి రేకులు వేసు కుంటున్నారన్నారు. ఆప్రభుత్వంలో కట్టిన ప్రభుత్వ భవనాలు ఉరుస్తు న్నాయని ముందు ఆ విషయాన్ని దినేష్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు. రానున్న ది వైసీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీఅయ్యప్ప ఆలయంలో వైభవంగా శ్రీ మహాగణపతి హోమం

**రాపూరు, నవంబరు22ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో బుదవారంవైభవంగా శ్రీ మహాగణపతి హోమం, నవగ్రహ శాంతి హోమాలు నిర్వ హించారు. ఇందులో బాగంగా ఉదయం శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేకంగా పాలు,పెరుగు,నెయ్యి ,తేనే.పం చదారలతో అభిషేకం నిర్వహించారు. అనంతరంశ్రీ మహాగణపతి హోమం, శ్రీ నవగ్రహ శాంతి హోమాలు ఆలయ అర్చక స్వామి వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతిని హోమగుండంలో సమర్పిం చారు. తదుపరి పలువురు అయ్యప్ప మాలాధరణ చేసుకున్నారు.మద్యాహ్నం కార్తీక మాసంలో 9వ రోజు స్వాములకు అన్నదానం నిర్వహించారు. రాత్రి స్వామి వారి ధ్వజస్థంభంపైన అకాశదీపాన్ని వెలిగించిన తరు వాత పూజలు నిర్వహించారు. సాయంత్రం అయ్యప్ప స్వాములకు,గోవింద స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. మద్యాహ్నం భిక్ష కార్యక్రమానికి సిద్దవరం గ్రామానికి చెందిన దాత్వాయి వెంకటరమణా రెడ్డి, రాపూరుకు చెందిన రేవూరు పెంచలయ్యలు దాతలుగా వ్యవహరించగా రాత్రి భిక్ష కార్యక్రమానికి రామకూరు గ్రామానికి చెందిన వైసిపి నేత దుగ్గిరెడ్డి నారసింహా రెడ్డి, నిరుపమ దంపతులువారి పిల్లలు దీక్షిత, సాయిరాంలు,వారి తల్లితండ్రులు దుగ్గిరెడ్డి పెంచలనరసా రెడ్డి, సుబ్బరత్నమ్మలు వ్యవహరించారు.ఈ కార్యక్ర మంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు,గోవింద స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు వున్నారు.

## ఉదయగిరి ప్రత్యేక జిల్లా కావాలి



**ఉదయగిరి,నవంబర్22,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎమ్.హరినారాయణన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయగిరిని ప్రత్యేక జిల్లాగా కోరుతూ ప్రత్యేక జిల్లా సాధన సమితి కమిటీ సభ్యులు డాక్టర్ వేణు ఆధ్వ ర్యంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు.ఉదయగిరి జిల్లా ప్రత్యేక ఆవశ్యకతను ఇక్కడ పనులు లేక ప్రజ లు వలస వెళ్లడం,సరైన రవాణా సౌకర్యం లేక విద్య,వైద్యం రంగాలు అభివృద్ధి చెందక పోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు కలెక్టర్‌కు నివేదించారు.అందుకు స్పందించిన కలెక్టర్ ఈ విషయాలను ముఖ్య మంత్రికి వివరిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి జిల్లా సాధనకమిటీ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి షేక్.అహ్మద్,కార్యదర్శి ఖాధర్‌భాషా,కుమ్మిట మాలకొం డారెడ్డి,ఎమ్ ఆర్‌పిఎస్ నాయకులు బెజవాడ బాలగురవయ్య,నల్లిపోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీల పింఛన్లు రద్దు చేసిన జగన్



**నెల్లూరు నవంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** నలభైఐదేళ్ళు నిండిన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు పిం చన్లు ఇస్తానని మోసగించిన ఘనుడు జగన్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ విమర్శించాడు. బుధవారం బుజబుజనెల్లూరులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మా తంగి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, ఆర్థికంగా, సామాజికంగా అభివృ ద్ధిలోకి రావాలంటే చంద్రబాబునాయుడు సీఎం కావాలన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాట ి నుంచి ఎస్సీ, ఎస్టీలపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని విమర్శించాడు.ఊరం దూరు సురేంద్రబాబు, షేక్ రసూల్, మోటుపల్లి బాలకృష్ణయాదవ్, షేక్ సిద్ధయ్య, కొత్తచిన్న ఆంజ నేయులు, యద్దల ప్రసాద్, షేక్ సుభాని, షేక్ పర్వీన్, ఎన్ ప్రమీలరెడ్డి, సిహెచ్ సుకన్యవందన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలకు నిర్వచనం జగన్‌మోహన్‌రెడ్డి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ



**బుచ్చి నవంబర్ 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని ఇసుకపాళెం,1 సచివాలయం పరి ధిలో మూడోవార్డు,నాలుగోవార్డులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈకార్యక్రమంలో భాగంగా మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ జెండాను ఆవిష్కరించారు. అనం తరం సచివాలయం సంక్షేమపథకాల డాిస్లే బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్‌ఫర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు భారతదేశ చరిత్రలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి ఇంత పెద్దఎత్తున సంక్షేమపథకాలు అమలు చేయలేదని అన్నారు. సచివాలయ వ్యవస్థ,వాలింటరీ వ్యవస్థను తీసుకొని వస్తే పక్కరాష్ట్రాలు కూడా ఈ వ్యవస్థలను ప్రారంభించేందుకు సిద్ధమౌతున్నాయని అన్నారు. ఆయన లాగే మన శాసనసభ్యులు నల్లం రెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కూడా నియోజకవర్గాన్ని అనూహ్యరీతిలో అభివృద్ధి చేస్తున్నారని ఆమె ప్రశంసిం చా రు.బుచ్చిరెడ్డిపాళెంనగరపాలక పంచాయితీని మరింత అభివృద్ధి చేశారని అన్నారు.ఈకార్యక్రమంలో జొ న్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,వైసిపినాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, కమీ షనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, పుట్టా లక్ష్మీకాం తమ్మ, మెర్లజయంతి,కోఆప్షన్ మెంబర్ షేక్.ఇర్షాద్,షేక్.అల్లాబక్షు, కౌన్సిలర్ బిట్రగుంటప్రమీలమ్మ ,మైనార్టీ నాయకులు షేక్.రసూల్, చలపతి,పర్రిబాబు,బట్టా ప్రవల్లిక,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్ల సమ్మె నోటీస్

**కావలి, నవంబరు 22 ప్రభాతవార్త** న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేకుంటే డిసెంబరు 8వ తేది నుండి సమ్మెకు దిగుతున్నట్లు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు హెచ్చరికలు చేశారు. బుధవారం కావలి సిడిపివో సౌజన్యను కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐట యు గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ, హెల్పర్ల సమ స్యలను నాలుగున్నర సంవత్సరాల నుండి పరిష్కరించలేదన్నారు. దీంతో డిసెంబరు 8వ తేది నుండి సమ్మె కు దిగుతున్నట్లు నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. 2022 సంవత్సరంలో సుప్రీం కోర్టు అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని తీర్పునిచ్చిందన్నారు. నేటికీ ఈ రాష్ట్రంలో అమలుకాలేదన్నారు.2017 నుంచి టిఎ బిల్లులు, ఇతర బకాయిలు ఇవ్వడం లేదన్నారు.సెంటర్ల నిర్వహణ ఎలాసాగించాలన్నారు. దీంతో అంగన్‌వా డీలే పెట్టుబడులు పెట్టే పరిస్థితి దాపురించిందన్నారు. సెంటర్ల పర్యవేక్షణ పేరుతో అధికారులు, నాయకులు విజిట్ చేస్తూ అంగన్‌వాడీలను అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలన్నారు. యూనియన్ నాయకులు టి.రఘురావమ్మ, కె.సుభాషిణి, కె.విజయలత, సుభాషిణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాధాలు తెలిపిన అపుస్మా నాయకులు



**నెల్లూరు, నవంబరు22 ప్రభాతవార్త-విద్య** జీఓ నెంబర్90ని విడుదల చేసి రాష్ట్రంలో ప్రయివేట్ పాఠశాలల అభ్యునతికి సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా అపుస్మా నాయకలు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నగరంలోని స్థానిక నేతాజీ పైలెట్ హైస్కూల్‌లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్బంగా అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు ఈ జీవోతో ప్రయివేట్ పాఠశాలల్లో నూతన వెలుగులు రానున్నాయన్నారు.తమ చిరకాల కోరికను నిజం చేసిన ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి, విద్యాశాఖమంత్రి కి జిల్లా అపుసా ్మ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ జీఓ సాధనకోసం అహ ర్నిశలు పాటుపడిన ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి,కల్పన రెడ్డి, రాంచంద్రారెడ్డి, తులసి, ఎంవి. రావు, శర్మలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపస్మా రాష్ట్ర సలహాదారుడు సౌరిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్‌వి.రమణారెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, నాయకులు వెంకట్రామయ్య, కృష్ణారావు, రామ్మోహన్‌రెడ్డి, రమేష్,శంకర్, వెంకటసుబ ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగనన్నతోనే సంక్షేమ రాజ్యం



**వరికుంటపాడు,నవంబర్ 22,ప్రభాతవార్త** : సంక్షేమ రాజ్యం సీఎం జగనన్నతోనే సాధ్యమని,అందుకోసం ఆయనను మరోసారి ముఖ్యమంత్రి కావాల్సి న అవసరం ఎంతైన ఉందనీ మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅ హ్మద్,మండలపార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడులు అన్నారు.మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో మహిళ నాయకురాలు బత్తిన కొండమ్మ ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ మాట్లాడుతూ జగనన్న పాలనలో పేదలతో పాటు అన్ని వర్గాల వారికి మేలు జరిగిందన్నారు.జగన్ అందించే పథకాలతో ప్రజల్లో జగనన్న పై నమ్మకం కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమములో మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన సాగుతుందన్నారు.అన్ని వర్గాలు ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు జగనన్న కృషి చేస్తున్నారన్నారు.అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ప్రారంభించారు.అలాగే వైకాపా జెండాను ఆవిష్కరిం చి,నినాదాలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక గిరిజనులు 20 కుటుంబాల వారికి రైస్ కార్డులు లేవనీ నేతలు దృష్టికి తీసుకురాగా,స్పందించిన మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ విఆర్ఓతో ఫోన్‌లో మాట్లాడి,త్వరి తిగతిన గిరిజన కుటుంబాలకు రైస్ కార్డులు మంజూరు చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమములో మం డల జెసిఎస్ కన్వీనర్ బొద్దు వెంకటేశ్వర్లురెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబర్ మాగంటి శ్రీనివాసులు,ఎంపిడిఓ చేవూరి .శ్రీదేవి,ఎంఎల్ఓ నారాయణరాజు,ఈఓఆర్డి సికిందర్,పంచాయతీ కార్యదర్శి వెంకటకృష్ణ ,దక్కునూరు సర్పం చ్ ఉండేలా సుబ్బారెడ్డి,సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి,నాగభూషణం నాయకులు బాదం వెంకటనారా యణరెడ్డి చెన్నకేశవులు,పెండ్యాల తిరుపతయ్య,మాలకొండారెడ్డి,బాదం సురేష్,మధుసూధన్‌రావు,కాకునూరి అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి విడుదలైన ఈనో చూవీ బైట్స్

**నెల్లూరు,నవంబరు22 ప్రభాతవార్త-విద్య** డైజెస్టివ్ సిస్టమ్‌లో అగ్రగామిగా ఉన్న తమ సంస్థ నుండి నూతన ఉత్పాదన ఈనో చూవీబైట్స్‌ను మార్కెట్‌లోకి విడుదల చేయటం సంతోషంగా ఉందని ఈనో సంస్థ మార్కెటింగ్ హెడ్ అనురితా చోప్రా పేర్కొన్నారు. బుధవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఐదు దశాబ్దాలకు పైగా డైజిస్టివ్ రంగంలో తమ సంస్థ లెగసీగా ఉంద న్నారు. అంతరి ప్రతిష్టా ్టత్మకమైన తమ సంస్థనుండి నూతన ఉత్పాదనగా నమిలి మింగేందుకు వీలుగా ఉన్న అనువైన ఈనో చూయింగ్ బైట్స్‌ను రెండు భిన్నమైన రుచ్చులో మార్కెట్‌లోకి విడుదల చేయటం జరిగిం దన్నారు. ఓగిల్వీ ఇండియా చీఫ్ క్రియేటివ్ అదికారి రితు శారధా మాట్లాడుతు టాంగీ లెమన్, జెస్టీ ఆరెంజ్ రెండు రుచుల్లో వీటిని మార్కెట్‌లోనికి విడుదల చేశామన్నారు. ఆదునిక జీవన శైలిలో భయట ఆహారం ఎక్కువగా తినేవారు ఎసిడిటీకి గురికావాల్సి వస్తుందని, అటువంటి సమయంలో మాల్స్, ప్రయాణస మ యాలు, రైల్వేస్టేషన్స్, కిరాణా దుకాణాలు ఇలా అనేక ప్రాంతాలో వాడేందుకు వీలుగా ఉన్న ఈనో చూ యింగ్‌ను తయారుచేశామన్నారు. ఈ చూవీ బైట్ సహజసిద్దమైన పరాదార్థలను కలిగి ఉంటుందని, 1000 మి.గ్రా ఖటికా చూర్ణశక్తి ఉందని, తీసుకున్న నిముషంలోపే దీని ప్రభావం పనిచేస్తుందన్నారు. 12 సంవత్స రాల వయస్సు పైబడిన ఎవ్వరైనా దీనిని తీసుకోవచ్చని, నూతన ఉత్పాదనను అందరూ ఆరించాలని వారు కోరారు.ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలబడ్డ గొప్ప నాయకుడు ప్రసన్న



**ఇందుకూరుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త** మండలం పూన్నూరు గ్రామంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమ నాయకుడు కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కరోనా కష్టకాలంలో పెన్నా వరదల సమయంలో పేద ప్రజలకు అండగా నిలబడ్డ ఒకే ఒక్క వ్యక్తి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అని కొనియాడారు. టీడీపీ నాయకులు విపత్తు సమయంలో ప్రజలను పలకరించిన పాపాన పోలేదన్నారు. టీడీపీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితులు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బీవీ రమణయ్య, గొల్లపల్లి అవినాష్, బాల బొమ్మ కరుణాకర్, ప్రసాద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌పై వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి



**సైదాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ టీడీపీకి చెందిన నాయకులు చేస్తున్నారని వాస్తవాలు తెలుసుకోకుండా వెంకటగిరి టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వైసీపీ నాయకులు అక్రమమైనింగ్ చేస్తున్నారని విమర్శించడం తగదని మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్ తెలిపారు. సైదాపురంలో బుధవారం వైసీపీ నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన్నారపు రవికుమార్ మాట్లాడుతూ మండలంలో వైసీపీ నాయకులు అక్రమంగా మైనింగ్ చేయడం లేదని, టీడీపీకి చెందిన వ్యక్తులే తెల్లరాయి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. టీడీపీ వాళ్ళు అక్రమ మైనింగ్ వ్యాపారం చేస్తుంటే వైసీపీ నాయకులను విమర్శించడం తగదని తెలిపారు. అధిక లోడ్‌లతో లారీలు తిరగడం వలన రోడ్లు దారుణంగా ఉన్నాయని తెలిపారు. గత వారం తిప్పిరెడ్డిపల్లిలో అక్రమంగా తెల్లరాయి తవ్వుతున్న టీడీపీకి చెందిన వారి వాహనాలను పోలీసులు దాడులు చేసి సీజ్ చేశారని తెలిపారు. మైనింగ్ లీజ్‌లో లేకుండా అక్రమ తెల్లరాయి వెలికితీసి యార్డ్‌లకు తరలించి అమ్మితే మేము అడ్డుకుంటామని అన్నారు. నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అక్రమమైనింగ్ చేసేవారికి సహకరించరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మాలకొండారెడ్డి, సుబ్బారెడ్డి, శేఖర్‌నాయుడు, శివకుమార్, అభిరాజ్, చంద్రారెడ్డి, వెంకటరమణ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పడుగుపాడు సచివాలయ పరిధిలో 18 కోట్ల మేర సంక్షేమ ఫలాలు



**కోవూరు, నవంబరు 22 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు సచివాలయ పరిధిలో చిన్న గ్రామంలో ఈ నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో 18 కోట్ల మేర అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజల ముగిటికే చేరువయ్యాయని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం చంద్రమౌళినగర్ గిరిజన కాలనీలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమాలను నిర్వహించారు సంక్షేమ ఫలాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చే సరికి పగటి వేషగాళ్లు పచ్చ చొక్కాలు వేసుకుని వస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దన్నారు. కేవలం ఎన్నికలు వస్తేనే వీరు వస్తారని, మిగతా సమయంలో వీరి జాడే ఉండదన్నారు.

**- డబ్బులిస్తే తీసుకోండి.. ఫ్యాను గుర్తుకే ఓటు** రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఓటుకు 2 వేలు నుంచి 5 వేలు వరకు ఇస్తారని, ఆ డబ్బులు తీసుకుని ఓటు మాత్రం ఫ్యాను గుర్తుకు వేయాలని ఈ సందర్భంగా ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటువంటి గారడి మాటలు చెప్పే నేతల మాటలు నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ చలపతిరావు, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీఎల్‌డీప డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్, పార్టీ నేతలు డి. శ్రీనివాసులు, విన్నకోట రాధాకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్ , పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## సంక్షేమ అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంలోనే




**కోవూరు, నవంబరు 22 ప్రభాతవార్త :** ఒక వైపు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం చంద్రమౌళినగర్ గిరిజన కాలనీలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్ట సుఖాలను తెలుసుకుని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చడమే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఐదు సంవత్సరాలు పరిపాలించిన ఓ మహానీయుడు ఈ రాష్ట్రాన్ని అప్పులమయం చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వెళ్లాడన్నారు. అందుకే ఆ వ్యక్తిని ప్రజలు ఛీకొట్టి 151 స్థానాలను వైసీపీకి ఇచ్చారన్నారు. అటువంటి వ్యక్తి మరలా ముఖ్యమంత్రి కావాలనే తపనతో వస్తున్నాడని అటువంటి మాయలోడిని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ఇంటి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డినే అన్నారు. అటువంటి వ్యక్తికే మరలా పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం వందల కొద్దీ వాగ్దానాలు చేసి ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకుండా లక్షల కోట్లు అప్పు పెట్టి వెళ్లిందన్నారు. ఇటువంటి సమయంలో ముఖ్యమంత్రిగా బాధ్యత స్వీకరించిన జగన్‌మోహన్‌రెడ్డి లోటు బడ్జెట్‌లో ఉన్నా కరోనా కారణంగా ఆర్థిక సంక్షభం ఏర్పడినా లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి ఏపీలో తలసరి ఆదాయాన్ని గత ప్రభుత్వ పాలనలో 17వ స్థానంలో ఉండగా ప్రస్తుతం దానిని 9వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ముఖ్యంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ఇంటి ముంగిటికే పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. అదేవిధంగా గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి దీంతో పాటు వైఎస్సార్ పీపుల్స్ క్లినిక్‌లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి ఆరోగ్య, సంక్షోభ కార్యక్రమాలు ప్రజల ముంగిటికే తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గతంలో పింఛన్ కోసం గంటల తరబడి ఎండలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ప్రతి నెల1వ తేదినే వేకువజామునే ఇంటి తలుపు తట్టి పథకాలు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 87 శాతం మంది కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు.. గతంలో గెలిచిన శాసనసభ్యులు అనంతరం ఏనాడు కూడా ఇంటింటికీ వెళ్లిన దాఖలాలు లేవన్నారు. అటువంటి దానిని తిరగరాసి గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం ద్వారా ఏయే పథకాలు అందిచారో వారికి వివరించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు..భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు లక్షల కోట్లు ఖర్చు పెట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లుతో కలిసి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిలో లక్ష రూపాయల నుంచి 10 లక్షల వరకు ప్రభుత్వం ద్వారా నిధులు నేరుగా వారి ఖాతాలో జమ చేసిన పరిస్థితి గతంలో ఏ ప్రభుత్వంలో లేదన్నారు. పేద , బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అటువంటి వ్యక్తి మరలా పాలనలోకి వస్తేనే ఈ పథకాలు అమలు అవుతాయన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ చలపతిరావు, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీఎల్‌డీప డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్, పార్టీ నేతలు డి. శ్రీనివాసులు, విన్నకోట రాధాకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్ , పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## సజ్జలతో భేటీ అయిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, నవంబరు22 ప్రభాతవార్త-విద్య** ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డితో తూర్పు రాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం విజయవాడలో భేటీ అయ్యారు.ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంభందించిన అనేక సమస్యలను ఎమ్మెల్సీ,సజ్జల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు కాంట్రాక్టులెక్చరర్స్‌కు సంభందిచిన ప్రక్రియను వీలు అయినంత త్వరగా పూర్తిచేయ్యాలన్నారు.కెజిబీలో పనిచేస్తున్న సిఆర్‌టి లకు మినిమం టైంస్కేల్ వర్తింపచేయ్యాలన్నారు. గిరిజన గురుకుల్లాల్లో పనిచేస్తున్న వారికి 2015 పిఆర్‌సి ప్రకారం జీతాలు పెంపు, సిఆర్‌పి లకు 23శాతం పెంపు, సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఆర్ట్ మరియు క్రాఫ్ట్ పిఈటీలకు పార్ట్‌టైం, హోదా మార్పు, మినిమం టైం స్కేల్ వర్తింపు, మున్సిపల్ స్కూల్స్‌లో మిగిలిన లాంగ్వేజ్ పండిట్స్ పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్స్‌గా పదోన్నతి కల్పించటం, 2015 టీటీడీలో చేరిన కాంట్రాక్టు టీచర్స్‌కు క్రమబద్దీకరణ తదితర అంశాలను సజ్జలతో చర్చించటం జరిగిందన్నారు. అలాగే ప్రయివేట్ స్కూల్స్ గుర్తింపు కాల పరిమితి పెంపు అంశంలో సజ్జలచొరవకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూకనపల్లి గృహనిర్మాణాలకు భూమి పూజ

**కలువాయి నవంబర్ 22 ప్రభాతవార్త** మండలంలోని నూకనపల్లి పంచాయితీ పరిధిలో 41 ఇండ్లకు బుధవారం భూమి పూజా కార్యక్రమాన్ని జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, భూమి పూజ చేశారు.ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతికి తావు లేకుండా గృహనిర్మాణాలకు శ్రీకారం చుట్టారని అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సంబందిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు.అనంతరం గ్రామంలో దాహార్తి తీర్చేందుకు జిల్లా పరిషత్ నిధులతో ఆర్ఓ ప్లాంట్‌ను అనీల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో నీటి సమస్య ఉండ కుండా ప్రతి ఒక్కరు మంచినీటిని వాడుకునే దిశగా ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,సర్పంచ్ సుంకు మౌనిక, ఎంపిటిసి వి .ప్రభావతి, నాయకులు, వద్దిబోయిన చినచెంచురెడ్డి,సుంకు కృష్ణయ్య, మస్తానయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి భవన్‌లో అంగన్వాడీ కార్యకర్తల సమావేశం



ఉదయగిరి,నవంబర్22,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని స్త్రీశక్తి భవన్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ హేన సుజన అధ్యక్షతన నాడు-నేడు ఫేస్2బి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి,సీతారామపురం,దుత్తలూరు,వరికుంటపాడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడారు.ఉదయగిరి ప్రాజెక్టు పరిధిలో 75అంగన్వాడీ భవనాలకు మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరైయ్యాయన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు సెంటర్‌కు వచ్చే పిల్లలు,గర్భవతుల పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకుని వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పాఠశాలకు వెళ్లాలంటే పాలవ్యానే గతి



**ఉదయగిరి,నవంబర్22,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని వెంగల్‌రావునగర్ హైస్కూల్‌కు బస్సు ఇన్‌టైమ్‌లో లేకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి వివిధ వాహనాల ద్వారా ప్రయాణాన్ని సాగిస్తున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయం 7గంటలకు బయలుదేరే పాల వాహనం మా పిల్లలకు పాఠశాలకు వెళ్లడానికి రవాణా సౌకర్యంగా మారిందని ఆర్టీసీ బస్సులు ఆ సమయంలో లేవని,ఈ విషయమై ఉదయగిరి డిపో మేనేజర్‌కి తెలియపరిచినా తగిన స్పందన రాలేదని తెలిపారు.వర్షాకాల ప్రభావంతో పిల్లలు స్కూల్‌కి వెళ్లడానికి మరింత ఇబ్బంది పడుతున్నారని అధికారులు తగిన చొరవ చూపాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ కావలికి రాక

**కావలి, నవంబరు 22 ప్రభాతవార్త** బిజెపి ఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ గురువారం కావలికి వస్తున్నారని బిజెపి కావలి పట్టణ ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్ తెలిపారు. కావలి పట్టణంలోని నమస్కార్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ ఆధ్వర్యంలో కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు వద్ద దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయనున్నట్లు తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు తమ మద్దతు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబరు 22 నుండి డిసెంబరు 6వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఎస్సీ కాలనీలలో రాజ్యాంగ విశిష్టతను తెలియజేసేందుకు బైక్ ర్యాలీలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా కావలి పట్టణంలో కూడా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి కావలి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మందా శ్రీనివాసులు, బిజెపి కావలి రూరల్ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జైకుమార్, పట్టణ బిజెవైయం ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, ఎస్సీ మోర్చ పట్టణ ఉపాధ్యక్షులు కటకం మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 60లక్షలతో 18వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ,నవంబర్22,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో 60లక్షల రూపాయలతో అభి వృద్ధి నిర్మాణ పనులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి బుధవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు.నె ల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్,మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి,స్థానిక కార్పొరేటర్ టి.అశోక్‌కుమార్,జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ దారా వంశీలతో కలిసి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## ప్రాణం చాలా విలువైనది

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 22, ప్రభాతవార్త** నగ రంలోని మినీ బైపాస్‌లో గత కొద్ది కాలంగా ఎంతో మంది ద్విచక్ర వాహన దారులు ప్రమాదవశాత్తు గా యపడి మరణించిన వారు ఉన్నారని, సౌత్ ట్రా ఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ద్విచక్రవాహనదారులు అందరూ కూడా విధిగా హెల్మెట్లు ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని హితవు పలికారు. ద్విచక్ర వాహనాలపై వాహనాలను స్పీడుగా నడపడం వల్ల కొద్దిపాటి ఆనందం కలుగుతుంది. కానీ ప్రమాదవశాత్తు ఏమైనా జరగరానిది జరిగితే జీవితకాలం పాటు తనతో




పాటు తమ కుటుంబం కూ డా ఎన్నో బాధలు అనుభవించాల్సి ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ సుభాన్‌భాషా ఆధ్వర్యంలో ద్విచక్రవాహనదారుల అవగాహన కొరకు మినీబైపాస్ రోడ్డులో పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువగా ఎమ్మెల్యే

### ఈనెల 25న లక్షమందితో మాటామంతికి శ్రీకారం



నెల్లూరు నవంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రజలకు మరింత చేరువ, మమేకం అయ్యేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ కార్యక్ర మంలో శ్రీధర్‌రెడ్డి ఒంటరిగా 33రోజులపాటు నియోజకవర్గంలో లక్షమందితో మాటామంతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అదే రోజు ఆయన కుటుంబ సభ్యులు కూడా ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలవనున్నారు. ఈ మేరకు బుధవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10 గంటల 45 నిమిషాలకు తాను ఒంటరిగా రూరల్ నియోజకవర్గంలో ఎలాంటి హంగు, ఆర్భాటాలకి తావు లేకుండా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకి, ప్రతి టీ అంగడి నుండి దుకాణం వరకు నేరుగా నేను వారితో ఏ ప్రదేశం అనేది లేకుండా ఎక్కడికక్కడ మాటామంతి కలుపుతానన్నారు. రూరల్ నియోజకవర్గ ప్రజలు, టీడీపీ నాయకులు, నా శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా ఎలాంటి ఫ్లెకీలు, బ్యానర్లు, కట్టకూడదని, బాణాసంచా పేల్చవద్దని, జనసమీకరణ చేయకూడదని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నానని కోటంరెడ్డి అన్నారు. రూరల్‌లోని 23 అర్బన్ డివిజన్లలో ప్రతి వీధికి వెళ్లి ప్రతి ఒక్కరితో మాట్లాడం, ఆత్మీయ సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నా కుటుంబసభ్యులు సైతం నా సతీమణి సుజిత ఉదయం 7గంటలకి రూరల్‌లోని ఉప్పుటూరు నుంచి, అదే రోజు ఉదయం 7గంటలకి కోడూరుపాడు నుంచి ప్రథమ పుత్రిక హైంధవి, నా ద్వితీయ పుత్రిక వైష్ణవి ఉదయం 7గంటలకి రూరల్‌లో దొంతాలి నుంచి ఇంటింటికి వెళ్ళే కార్యక్రమాన్ని చేపటడతారన్నారు. మిగతా 3 డివిజన్లు, 18గ్రామాలు ముగ్గురు మూడుచోట్ల ఇంటింటికి వెళ్తారన్నారు. ఆ తరువాత వారు తిరిగిన ప్రాంతాలకి తాను వెళ్ళడం జరుగుతుందని, తాను తిరిగిన ప్రాంతాలలో వారు పర్యటిస్తారన్నారు. దాదాపుగా 10ఎమ్మెల్యేగా ఉన్న నేను ప్రజల ఆశీస్సుల కోసం వారందరి దీవెనలను నాకు అందించాలని కోరుతున్నానన్నారు. అదే సమయంలో నాలుగుచోట్ల నుంచి ప్రజల కలిసే సమయంలో, దానికి మద్ధతుగా టీడీపీ బూత్ ఇన్‌చార్జ్‌లు, పోలింగ్ బూత్ సభ్యులు ఆయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్ళి రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన గెలిపించాలని, నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. నాకు దేవుడికి దండం పెట్టే అలవాటు నాకు లేదని, నా మాతృమూర్తి గతించిన తరుణంలో ఆమె చిత్రపటంలోని పాదాలకు నమస్కారం చేసుకుని, అనంతరం ఫత్తేఖాన్‌పేటలోని అక్కనవారివీధిలో 38వ డివిజనులో ఉన్న వడ్లమూడి ప్రసాద్ దంపతుల ఆశీస్సులు, మా గ్రామదేవత ఆశీస్సులు అందుకుని ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. 25న కూడా యధావిధిగా 10 గంటల 45 నిమిషాలకు లక్షమందితో మాటామంతి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఇందులో విమర్శలు ఉంటాయని, వాటిని సైతం తీసుకోవాల్సిందేనని, సద్విమర్శలను సైతం స్వాగతించాల్సిందనేని, అందువల్ల మీడియా మిత్రులు ఈ కార్యక్రమానికి రాకూడదని సవినయంగా కోటంరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నానని, అవసరమైతే తానే అసరమైన సమాచారాన్ని అందిస్తానని, కార్యక్రమానికి వస్తే ప్రజలకి నాకు మధ్య ఏకాంతానికి భంగం వాటిల్లుతుందన్నారు.

## సమస్యల పరిష్కాకం కోసం కృషి చేయండి



**నెల్లూరు నవంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** ప్రజా సమస్యల పరిష్కారం, వారి ఆకాంక్షలకు అనుగుణంగా నిరంతరం కృషి చేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచించారు. బుధవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 35వ డివిజనుకు చెందిన కార్తీక్, షేక్ ఆరీఫ్ వారి మిత్రబృందం కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరే ప్రతి ఒక్కరు మా కుటుంబసభ్యులేనన్నారు. పార్టీలో చేరిన వారికి అన్నిరకాలుగా నా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, వాసిరెడ్డి చంద్రనాగ్, లక్ష్మిరెడ్డి, షంషుద్దీన్, షేక్ మస్తాన్, కుమార్‌రాజా, బిల్లుపాటి రవి, హనీఫ్, మునిరెడ్డి, చీపినాపి రవి, అంకోష్ నాయుడు, ప్రసాద్, గురవయ్య, గిరీష్‌కుమార్‌యాదవ్, షేక్ అబ్దుల్లా, గోపికృష్ణ, వెంకటమహేష్, రాజాసింగ్, వినయ్, శ్రీకాంత్, జగదీష్, రఫీ, అప్సర్, ఆసీఫ్, అహ్మద్, మహబూబ్‌బాషా, షఫీ, గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## బానుచందర్‌ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ముట్టడి



**నెల్లూరు నవంబర్ 22, ప్రభాతవార్త-వైద్యం** వీరంపల్లిలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గిరిజన యువకుడు భానుచందర్‌ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య, జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సురేష్‌నాయుడు, బిఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకీప్రసాద్‌లు డిమాండ్ చేశారు. బుధవారం కరంటు ఆఫీసు సెంటర్లో ఉన్న విద్యుత్ భవన్‌లో కేసి పెంచలయ్య, సురేష్‌నాయుడు, జానకీప్రసాద్‌లు ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఎస్ఈకి వినతి పత్రాన్ని అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9ఏళ్ళుగా వీరంపల్లిలో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న భానుచందర్‌ని విధుల తొలగించడం దారుణమన్నారు. ఇద్దరు బిడ్డలతో సంసారం సాగిస్తున్న భానుకి ఇతర ఆధారం లేదని ఆయన తల్లి, భార్య బిడ్డలతో శాంతియుతంగా అక్కడ ధర్నా చేస్తుంటే పోలీసులు దౌర్జన్యంగా వారిని కొట్టి టెంటును తొలగించడం దుర్మార్గమన్నారు. భానుచందర్‌ని ఎందుకు తొలగించారో చెప్పాలని ట్రాన్స్‌కో ఎస్ఈ ఇన్‌చార్జ్‌ని వారు నిలదీశారు. భానుచందర్‌కు రెండురోజుల్లో న్యాయం చేస్తామని చెప్పిన అధికారులు నేటికీ న్యాయం చేయకపోవడం ఏమిటన్నారు. స్థానిక నాయకుల ఇంట్లో వెట్టిచాకిరీ చేయలేదనే కక్షతో గిరిజనుడు అని కూడా చూడకుండా ఉద్యోగం నుంచి తొలగించడం ఏమిటని మండిపడ్డారు. ఈనెల 27లోగా భానుచందర్‌ని ఉద్యోగంలో జాయిన్ చేసుకోకపోతే ట్రాన్స్‌కో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీరామ్, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి కాకాణి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్న దేశం నేతలు



**వెంకటాచలం,నవంబరు22ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం, చెముదుగుంటకు చెందిన పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో బుదవారం వైసిపి కండువాకప్పుకున్నారు. గ్రామానికి చెందిన భయ్యా ప్రభాకర్‌తో పాటు 20 కుటుంబాలకు చెందిన వారు దేశం పార్టీని వదిలి వైసిపిలో చేరారు. మండలంలో ప్రతిపక్ష టిడిపి నుండి పెద్ద ఎత్తున నాయకులు వైసిపిలోకి వస్తుండటంతో సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి నాయకత్వంలో వైసిపి తిరుగులేని శక్తిగా తయారైతుంది.